తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సంయమేంద్రతీర్థస్వామికి పెద్దమర్యాద

తిరుమల, డిసెంబర్ 21(ప్రభాతవార్త)ప్రతినిధి): శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన వారణాశి కాశీమఠం సంస్థాన్ పీఠాధిపతి శ్రీమద్ సంయమేంద్రతీర్థస్వామికి టిటిడి పెద్దమర్యాదతో స్వాగతం పలికింది. స్వామికి, శిష్యులకు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

ఏనుగు దాడిలో వ్యక్తి మృతి బాధాకరం: ఎమ్మెల్యే

-బాధిత కుటుంబానికి రూ.5లక్షల పరిహారం

పలమనేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త: బైరెడ్డిపల్లె మండలం పాతపేట పంచాయితీ కువ్వనపల్లె గ్రామానికి చెందిన శంకరప్ప ఏనుగు దాడిలో మృతి చెందడం బాధాకరమని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. గ్రామం సమీపంలో పశువులను మేపుతున్న శంకరప్పపై ఏనుగు దాడి చేయడంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సంఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి రూ.5లక్షల పరిహారం ప్రకటించారు. ఏనుగుల నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అటవీశాఖ అధికారులను సూచించారు. ఏనుగుల దాడులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మహిళల అభ్యున్నతికి

మేం సర్వదా సిద్ధం

- సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

- శాంతిపురంకు త్వరలో పరిశ్రమలు.. మూడువేల మందికి ఉపాధి !!

శాంతిపురంలో డ్వాక్రా మహిళల సమావేశంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

శాంతిపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మహిళలకు చేయూత అందించి వారిని పైకి తెచ్చి వారి అభ్యున్నతికోసం తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. శనివారం శాంతిపురం నందిగం కళ్యాణ మండపంలో డ్వాక్రా మహిళలు, మొరసనపల్లిలో మహిళలు, గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని నారా భువనేశ్వరి ప్రసంగించారు. సిఎం చంద్రబాబును అక్రమంగా రాజమండ్రి జైల్లో పెట్టినప్పుడు ఆయనను విడుదల చేయాలని చంద్రబాబుకు మద్దతుగా ఇళ్లు వదిలి బయటకు వచ్చిన మహిళలకు తమ కుటుంబం ఎన్నటికి మరువదని పేర్కొన్నారు. కుప్పాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కుప్పానికి పరిశ్రమలు తెచ్చి మీ పిల్లలు మీ కళ్ల ముందే ఉద్యోగాలు చేసి ఇంటికి రావడం మీరు చూస్తారన్నారు. కుప్పం ప్రజలు ఓ ఏడాది ఓపిక పట్టాలన్నారు. ఎన్నికల్లో మహిళలు చైతన్యంతో ఓట్లేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేశారని పేర్కొన్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్ట్‌తో పాటు శాంతిపురంలో మదర్ డెయిరీ, సఫా పరిశ్రమలు వస్తాయన్నారు. ఈపరిశ్రమల ద్వారా మూడువేలమంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.

మహిళల్లో చైతన్యం తెచ్చింది చంద్రబాబే : మహిళల్లో చైతన్యం తెచ్చివారి అభివృద్ధికోసమే సిఎం చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేయించారన్నారు. నేడు మహిళలు లక్షలాది రూపాయల లావాదేవీలు జరుపుతున్నారన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. తాను కూడా డిగ్రీ చదివానని తాను బయటకు వచ్చేదాన్ని కానని అయితే చంద్రబాబునాయుడు తనపై నమ్మకంతో హెరిటేజ్ సంస్థ ఎండిని చేశారన్నారు. తాను ఇవాళ మూడు వేలమందికి ఉపాధి కల్పిస్తున్నానంటే అది చంద్రబాబు ప్రోత్సాహమేనన్నారు. నేడు ఎంతో మంది మహిళలు పలు సంస్థలకు సిఇఓలు, సిఓఓలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కుప్పంలో కూడా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎలిప్ సంస్థ వస్తోందన్నారు. ఈసంస్థ మహిళలకు పరిశ్రమలు ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తుందన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు దేనిలో తీసిపోరని పేర్కొన్నారు. మహిళలకు అవకాశం వస్తే అద్భుతాలు సృష్టిస్తారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఒంటిచేత్తో మహిళలు పది పనులు చక్కబెట్టగలరన్నారు. మగవారితో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే ఇంటి బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. గతంలో ఓ వృద్ధుడు చిన్నారిపై అత్యాచారం చేసిన ఆ వ్యక్తిని 24గంటల్లో తన ముందుంచాలని సిఎం చంద్రబాబు ఆదేశిస్తే ఆ వ్యక్తి భయపడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలకు రక్షణకు ఢోకా ఉండదన్నారు. అనంతరం మహిళలు నారా భువనేశ్వరికి వివిధసమస్యలను విన్నవించగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇటీవల సి.బండపల్లిలో విద్యుత్‌ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రెస్కో అధికారులు నారా భువనేశ్వరి చేతుల మీదుగా 5లక్షల చెక్కును అందజేశారు. రాళ్లబూదుగూరు మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి జన్మదినం సందర్భంగా తెలుగు మహిళలు ఏర్పాటుచేసిన కేక్‌ను నారా భువనేశ్వరి కట్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారా ం, నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్, ఎల్.జయరాంరెడ్డి, రమేష్, బాలు, అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ, భాగ్యలక్ష్మి త్రిలోక్, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా తమిళనాడుకు

రేషన్ బియ్యం అక్రమ రవాణా

పాలసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం దర్జాగా తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా రవాణా అవుతుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు మండల పరిధిలో చోద్యం చూస్తుండటంతో అక్రమార్కులు యధేచ్ఛగా బియ్యంను ఇతర రాష్ట్రానికి తీసుకెళ్ళిపోతున్నారు. పాలసముద్రం మండలం తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దులో వుండటంతో ఇక్కడి ప్రజల నుండి రేషన్ బియ్యంను వ్యాపారులు అనునిత్యం వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్ళిపోతున్నారు. రాష్ట్రానికి సరిహద్దులో చెక్‌పోస్టులు వున్నప్పటికీ అక్రమ వ్యాపారులు చెక్‌పోస్టు సిబ్బందికి నెలవారీ మామూళ్ళు ఇస్తుంటంతో వారు ఈ వ్యవహారంను చూసి చూడనట్లు మిన్నకుండిపోతున్నారు. కొంతమంది అధికారులు మండలం నుండి రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్టుకు చర్యలు తీసుకున్నప్పటికీ అక్రమార్కుల రేషన్ బియ్యం అక్రమ రవాణా మాత్రం నిలువడం లేదు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన వర్తకులు మండల పరిధిలో ఏజెంట్లను నియమించుకుని రేషన్ బియ్యం కేజీకి రూ.10కి కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ కేజీ రూ.10కు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు తమిళనాడు రాష్ట్రంలో ఒక కేజీ బియ్యం రూ.23 నుండి రూ.28 వరకు విక్రయించి సొమ్ము చేసుకుని లాభాలు ఆర్జిస్తున్నారు. మండల పరిధి నుండి రేషన్ బియ్యంను పగటి పూట అక్రమంగా తమిళనాడుకు తీసుకెళ్ళడం కష్టంతో కూడుకున్న పని అని తెలిసి ఈ వ్యవహారంను రాత్రి సమయాల్లో చేపట్టి పూర్తి చేస్తున్నారు. రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజాము 4 గంటల వరకు మండలం నుండి రేషన్ బియ్యం అక్రమంగా తమిళనాడుకు తరలించడానికి అనువైన సమయంగా భావించి ఈ మేరకు పక్కాగా వ్యాపారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న వారిని పట్టుకుని కేసు నమోదు చేస్తే బెయిల్‌పై వచ్చి మళ్ళీ వారు ఇదే దందా కొనసాగిస్తుండటంతో అధికారులకు ఏమి పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా తరలివెళ్తున్న రేషన్ బియ్యంను కట్టడి చేయడానికి అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఫుడ్ సేఫ్టీ...బైక్ రేస్‌లతో కంట్రోల్ అయ్యేనా...!

ఆ శాఖకు మంది మార్బలం, వాహన సౌకర్యాలు, నిధులు కొరత- తూతూ మంత్రంగా తనిఖీలు...పేరుకే కేసులు

- నామమాత్రపు అపరాధ రుసుములు - దీంతో జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నాసిరకరపు హోటళ్ళు

ప్రజల, భక్తుల ప్రాణాలతో చెలగాటం - ఈ శాఖపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాల్సి ఉంది

తిరుపతి కలెక్టరేట్ -ప్రభాతవార్త ః

జిల్లాలో ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ శాఖకు సరైన మంది మార్బలం వాహన సౌకరాలు, నిధులు లేకపోవడంతో ప్రజల, భక్తుల ఆరోగ్య భద్రతకు పూర్తిగా రక్షణ లేకుండా పోతోంది. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి నరసాపురం మద్దులేటి, ఇద్దరు ఇనిస్పెక్టర్లు జగదీష్, నర్మదలతో జిల్లాలో ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ అయ్యేనా...! అనే తరహాలో పాలన కొనసాగుతోంది. ఆ ముగ్గురు బైక్ రేసులో నిత్యం ప్రయాణం చేయాల్సిన దుస్థితి. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, ప్రధానంగా ప్రపంచ ప్రఖ్యాతిఖాంచిన తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రాలలో ప్రజల, భక్తుల ఆరోగ్య భద్రతకు పూర్తి రక్షణ లేకుండా పోతంది. కనీసం ఆఖాకు అవసరమైన సిబ్బంది, వాహన సౌకర్యం లేదు. నిధులు మంజూరు చేసే నాథుడే లేడు. దీంతో జిల్లాలో అలాగే తిరుమల తిరుపతి లాంటి పుణ్యక్షేత్రాల్లో వీధికొకటి పుట్టగొడుగుల్లా నాసిరకం హోటళ్ళు, రెస్టారెంట్లు పుట్టుకొస్తున్నాయి. అసలు రాష్ట్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ జిల్లాలో అధికారులతో ఎటువంటి ప్రమేయం లేకుండానే కొత్తగా ప్రారంభించే హోటళ్ళు, రెస్టారెంట్ల యజమానులు, నిర్వాహకులు ఎవరినో ఒకరిని పొలిటకల్ లీడర్‌ను, సినీ హీరో, హీరోయిన్లను లేకుంటే ఒక ప్రభుత్వ అధికారి చేత ఆ హోటళ్ళు రెస్టారెంట్లు ప్రారంభించి వారి ఇష్టానుసారంగా విజ్, నాన్ విజ్ వంటలు వండి నాలుగైదు రోజులు ముందు వండిన వంటకాలను కూడా ఫ్రిడ్జిలలో పెట్టి ఆ వంటకాలను ప్రజలు, భక్తులకు వండించి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గత ప్రభుత్వం పూర్తి జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ శాఖను నిర్లక్ష్యం వహించందని చెప్పక తప్పదు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశాఖకు ఆ త్రిమూర్తులకు ఒక జూనియర్ అసిస్టెంట్ దిలిప్‌ను వారికి సాయంగా అందించింది. అయితే వారందరికీ అవసరమైన నిధులు, వాహన సౌకర్యాలు ఇవ్వక పోవడంతో వారు ద్విచక్రవాహనాల్లో నిత్యం రోడ్లపై రేస్‌లు చేయాల్సిన దయనీయ పరిస్థితి. ఈ నేపథ్యంలో జిల్లాలోని వందలాది హోటళ్ళ, రెస్టారెంట్లను, చిన్న తరహా హోటళ్ళును తనిఖీలు చేయలేక పోవడంతో నాసిరకం హోటళ్ళ, రెస్టారెంట్ల యజమానులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఒక వేళ నిర్లక్ష్యం వహించే నాసిరకం హోటళ్ళ, రెస్టారెంట్ల యజమానులు, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నా వీలులేని పరిస్థితి. ఏదో చిన్న చిన్న కేసులు వారిపై నమోదు చేసి నామమాత్రపు అపరాధ రుసులు వసూళ్ళు చేస్తూ అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. ఒకానొక దశలో పొలిటకల్ లీడర్లు, హోటళ్ళు రెస్టారెంట్ల యజమానులు వారికి అండగా ఉంటే ఇక అంతే సంగతులు. ఇకనైనా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా ఫుడ్ సేఫ్టీశాఖకు అవసరైన నిధులు సమకూర్చడంతో పాటు వారికి ఒక వాహనం మంజూరు చేసి జిల్లాలో ప్రజల, భక్తుల ప్రాణాలతో చెలగాటమాడే నాసిరకం హోటళ్ళ, రెస్టారెంట్ల, చిన్న తరతహా హోటళ్ళ యజమానులు, నిర్వాహకులు పనిపడితారని, ఆదిశగా కలెక్టర్ ముందుకు అడుగులు వేస్తారని ఆశిద్ధాం.

గత ప్రభుత్వం అక్రమాలు, అవినీతికి పాల్పడింది

ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎక్కువగా అవినీతి అక్రమాలకు పాల్పడింది అని గూడూరు శాసనసభ్యులు పాశం కుమార్ అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఒక పత్రికలో కొండేపాటి గంగా ప్రసాద్ పైన అక్రమంగా గ్రావెల్ ఇసుక పక్క రాష్ట్రాల తరలిస్తున్నారని తప్పుడు వార్తలు రాయడం సరైన పద్ధతి కాదన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అక్రమ, గ్రావెల్, సిలికా, ఇసుక, పలస్పర్ రాయి, అక్రమ మద్యం, గంజాయి మరెన్నో మత్తు పదార్థాలు అడ్డు అదుపు లేకుండా విక్రయించి కోట్లల్లో సంపాదించిన వైసిపి నాయకులు అయితే క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ నాయకులు పైన బురదజల్లే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీలో ఎంతటి వారైనా తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర తగిన పనిష్మెంట్ ఉంటుందన్నారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో రౌడీ రాజ్యం పాలించింది తప్ప మరొకటి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు సేవ చేయడం, గ్రామాల అభివృద్ధి చేయడం తప్ప మరొకటి లేదన్నారు. మా నాయకులు పైన తప్పుడు ప్రచారాలు రాసిన వారిని ఎట్టి పరిస్థితులు సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గణపతి, కిషోర్ నాయుడు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, నెలపల్లి భాస్కర్ రెడ్డి, చిల్లకూరు పట్టాభిరామ్ రెడ్డి, గుండాల శ్రీనివాసులు, పచ్చ వెంకటేశ్వర్లు నాయుడు, వ్వాటబెటి శివకుమార్, కోట సతీష్, మేకల కుమార్, కొండూరు పిచిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రక్షాళనలో రాజీలేదు?

శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐదేళ్ళపాటు సాగిన అక్రమ, ఆక్రమణల ప్రక్షాళనలో రాజీపడే ప్రసక్తి లేదని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పంచాయతీరాజ్ అతిధిగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నాయకుల అక్రమ ఆక్రమణల ప్రక్షాళన రాజీవ్‌నగర్‌తో శ్రీకారం చుట్టామని వివరించారు. ఇక్కడ 138ఇండ్లను గుర్తించి తొలగించామన్నారు. పేద వారికి సంబందించిన పట్టాలు వారికే చెందాలన్నవి తన లక్ష్యమన్నారు. అలాగే ఏర్పేడు మండలంలోని వికృతమాల పంచాయతీలో 58 ఆక్రమణలు వైకాపా మండల అధ్యక్షుని ఇళ్ళు ఏర్పేడు మండల కేంద్రంలో తొలగించామన్నారు. వారి హయాంలో ఆక్రమణలు అక్రమార్జనలు హద్దులేకుండా పోయిందన్నారు. రేణిగుంటలో 158 అక్రమ నిర్మాణాలు గుర్తించి తొలగించామన్నారు. రాజీవ్‌నగర్‌గుడి ఎదురుగా ఆక్స్‌ఫర్డ్ మధుసూధన్‌రెడ్డి లే అవుట్ అక్రమ రోడ్డు నిర్మిస్తే దానిపై ఆయన మున్సిపల్ అధికారులపై ప్రైవేటు కేసు వేశారన్నారు. చింతామణి పాండు నన్ను నాకుటుంబంలోని మహిళలను దారుణంగా దూషించారని అతని భవనానికి మూడంతస్తులకు అనుమతి ఉంటే 8 అంతస్తులు నిర్మిస్తున్నారని, అలాగే పలువురు వైకాపా మద్దతు దారులకు అప్పట్లో ఇక్కడ పనిచేసిన కమిషనర్ రమేష్‌బాబు సలహాలిచ్చి కోర్టుకు పంపి స్టేలు తెచ్చుకునేలా చేశారని వివరించారు. అలాగే బుజ్జిమేస్త్రీ కళ్యాణమండపం మరికొన్ని కట్టడాలకు సంబందించి కూడా కోర్టు స్టేలు పొందారని తాను ఖచ్చితంగా ఆక్రమణలు తొలగింపుకు కట్టుబడి ఉండగా కోర్టుస్టేలు ప్రతిబంధకంగామారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వలస కార్మిక కుటుంబాలకు బాసట

తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సేరా ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో 40 మంది వలస కార్మిక కుటుంబాలకి తిరుపతి యూత్ హాస్టల్‌లో శనివారం ఎల్పిజి ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేసారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఎన్ శోభన్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ ఎల్పీజి ఇస్త్రీ పెట్టె సక్రమంగా వాడుకోవాలని దీని వలన తక్కువ సమయంలో ఎక్కువ బట్టలు ఇస్త్రీ చేయవచ్చు కరెంటుతో పనిలేదు బొగ్గులు వాడకం అవసరం లేదని తెలియజేశారు. డిఎస్పి మహిళా పోలీస్ శ్రీలత , తిరుపతి లేబర్ ఆఫీసర్ రాజయ్య, సోషల్ ఇంటిగ్రేటెడ్ రోల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి మరుపూర్ హేమ శేఖర్ మాస్ సంస్థ అధ్యక్షుడు జ్ఞాన శేఖర్ రెడ్డి, ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షులు స్వాతి, సిర్డ్స్ సంస్థ కోఆర్డినేటర్స్ తేజావత్, మధురిమ, హరి, ముని లక్ష్మి అలాగే తిరుపతి రూరల్ డిఆర్డిఏ ఏపీఎం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ న్యూక్లియర్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలచే సిఎంఇ విజయవంతం

తిరుపతి హెల్త్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

స్విమ్స్ న్యూక్లియర్ మెడిసిన్, రేడియాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్విమ్స్ శ్రీ పద్మావతి ఆడిటోరియం నిరంతర వైద్య విద్యా కార్యక్రమంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. వనజాక్షమ్మ, న్యూక్లియర్ మెడిసిన్ విభాగాధిపతి డా. టిసి కళావత్, రేడియాలజి విభాగాధిపతి డా. విజయలక్ష్మి, సీనియర్ కన్సల్టెంట్ రేడియాలజిస్టు డా. నబీరుద్దీన్ సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డా. వనజక్షమ్మ, డా. కళావత్ మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని, మన ఆరోగ్యాన్ని కాపాడండంలో మూత్రపిండాల పాత్ర చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూక్లియర్ మెడిసిన్, రేడియాలజీ విభాగపు వైద్యులు డా. సరళ, డా. శిల్పా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి బదిలీ

-గత వివాదాల నడుమ ఎట్టకేలకు స్థానచలనం

తిరుపతి, డిసెంబర్ 21ప్రభాతవార్త: తిరుపతి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ యు శ్రీహరిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ స్థానంలో కొత్తవారిని ఎవరినీ నియమించకపోగా డాక్టర్ శ్రీహరిని విశాఖపట్నం కెజిహెచ్‌కు సిఎస్ఆర్ ఎంఓగా పోస్టింగ్ ఇచ్చింది. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరునెలల తరువాత తాజాగా శనివారం చేపట్టిన 7మంది డిఎంహెచ్‌లో బదిలీల్లో తిరుపతి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరికి బదిలీ తప్పలేదు, తిరుపతి నుండి ఆయనను కదిలించడంతో రాజకీయవర్గాల్లోనూ ఇటు జనసేనపార్టీ నేతల్లోనూ చర్చనీయాంశంగా మారింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన బదిలీల్లో డాక్టర్ శ్రీహరిని బదిలీచేసినా ఇక్కడకు డాక్టర్ ఆర్ఆర్ రెడ్డిని నియమించింది. అయితే అప్పటికే డిఎంహెచ్ఓగా ఉన్న డాక్టర్ శ్రీహరి హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. గతంలో ఆయన అప్పటి వైసిపి నేతలతో, మంత్రులకు దగ్గరగా ఉంటూ అంటకాగిరానే ఆరోపణలు లేకపోలేదు. ఏకంగా జిల్లాకు చెందిన ఓ మంత్రి మాటే వేదంగా విధులు నిర్వహించారనే ఆరోపణలు వైద్యశాఖలో గుప్పుమన్నాయి. 2024 మేనెలలో టిడిపి కూటమి ప్రభు త్వం ఏర్పడిన తరువాత ఈయన బదిలీ తప్పదని వైద్యఆరోగ్యశాఖలోని కొందరు సీనియర్ సివిల్ సర్జన్ వైద్యులు బావిం చారు. అయితే ఆలస్యమైనా ఆరునెలల తరువాత ఇక్కడ నుండి విశాఖపట్నంకు కెజిహెచ్‌కు బదిలీ చేయడం కొసమెరుపే, 2021 మే 21న తిరుపతి జిల్లా డిఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టారు.

సముద్రంలో వ్యక్తి మృతి

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ముగ్గురు వ్యక్తులు కలిసి సముద్రం చూసేందుకు వచ్చిన ఇద్దరూ ఒడ్డు మీద ఉండగా మరొక వ్యక్తి సముద్రంలో స్నానానికి వెళ్లి మృతి చెందాడు. పోలీసులు కథనం మేరకు దొరవారి సత్రం మండలం తన్నెలి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఒక స్నేహితుడు ముగ్గురు కలిసి శనివారం వాకాడు మండలం తూపిలిపాలెం బంగాళాఖాతం సముద్రంను చూసేందుకు వచ్చారు. అయితే సతీష్‌రెడ్డి అనే వ్యక్తి సముద్రంలోకి స్నానానికి వెళ్లి కొంతసేపు కనిపించకపోవడంతో సతీష్‌రెడ్డి అన్న మునిశేఖర్ రెడ్డి, మరో స్నేహితుడు చైతన్యకృష్ణ ఇద్దరు కలిసి చుట్టుపక్కల స్థానికులకు తెలియపరచడంతో కొంతమంది మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లి గాలించుక కొద్దిసేపటికి అలల తాకిడికి మృతుడు సతీష్‌రెడ్డి ఒడ్డుకు కొట్టుకొచ్చాడు. వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి బాలిరెడ్డిపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి మృతుడు సతీష్ రెడ్డిని పోస్టుమార్టం నిమిత్తం పంపిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబరు 21 ప్రభాతవార్త ః

సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ ఛైర్మన్ హోదాలో మాట్లాడుతూ అదనపు ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ విశాఖపట్నం వారు సూచించిన మేరకు కోస్టల్ పోలీస్‌స్టేషన్ దుగ్గరాజ పట్నంకు సంబంధించిన కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మరమ్మతులకు అంచనాలు తయారు చేసి పంపడం జరుగుతుందన్నారు. ఫారెస్టు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదనపు ఎస్పీ క్రైమ్ నాగభూషణరావు, అదనపు ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ మధుసూదన రావు, కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్ తిరుపతి సూపరింటెండెంట్ శ్యాంసుందర్‌రెడ్డి, కోస్ట్ గార్డ్ అధికారి బేగ్, డీఎస్పీ గిరిధర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, మెరైన్ పోలీస్ అధికారులు మాలకొండయ్య, వేణుగోపాల్‌రెడ్డి, ఇండియన్ నేవీ నుంచి కోస్టల్ సెక్యూరిటీ అధికారి ప్రతాపరెడ్డి, మయాన్క శర్మ, పోర్ట్ సీఐ ఎస్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకు తెగుళ్ళు: రైతులకు కన్నీళ్ళు

ముసారతో అవస్థలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో సుమారు 32వేల హెక్టార్లలో రబీసీజన్‌లో వరిని రైతులు పండించారు. గత 15రోజులుగా ముసారతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అక్టోబర్, నవంబర్‌మాసాల్లో కురిసిన వర్షాలతో రైతులు పోలో మని వరి పంటను వేసారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో బావులు, బోర్ల ఆధారంతో పండించే రైతులు ముందస్తుగా వరి పంటను వేసారు. అయితే ఎడతెరపి లేని వానలు, ముసారతో వరి పంటకు తెగుళ్ళు ఆశించాయి. ఇది అగ్గితెగులు అని చెబుతున్నారు. దాంతో ఒరైతులు వరి కంకులను తీసుకొని ఎరువుల దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసినా రైతులకు కన్నీళ్లు తప్పటం లేదు. పండగ నాటికి గాదులు నింపుకొనుటకు ముందస్తు పంటలు వేసినా తెగుళ్ళు చిందర వందర చేస్తుంది. ఇప్పటికే పెట్టుబడులకు ఆదాయాలకు పొంతన లేని వ్యవసాయం తెల్లుగుళ్లతో తల్లడిల్లుతున్నారు.

ఇదే అదనుగా వ్యాపారులు:

శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో వరి పండించే రైతులకు వరి పంటకు తెగుళ్ళు సోకటంతో ఎరువుల దుకాణాల వద్దకు పరుగులు తీస్తుండటంతో వ్యాపారులు ఇదే అదనుగా రైతులకు రక రకాల ఎరువులు అందిస్తూ జేబులు ఖాళీ చేస్తున్నారు. అయితే వాటిని రైతులు తెగుళ్ళు తగ్గక పోవటంతో లబోదిబో అంటున్నారు. ఇక వ్యాపారస్తులు కూడా తమ వద్దకొనే రైతులకే కోరిన ఎరువులు ఇస్తున్నారు. వేరే దుకాణాల్లో కొనుగోలు చేసే రైతులు ఆ దుకాణంలో తనకు కావాల్సిన ఎరువులు, మందులు ఇవ్వటం లేదని వాపోతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసినా కష్టాల వ్యవసాయం సాగుతుంది. ఇక పంట చేతికొచ్చే లోపల ఇంకా ఎన్ని కష్టాలు పడాల్సి వస్తుందో అని ఒరైతులు తల్లడిల్లుతున్నారు. మార్కెట్లో బియ్యానికి మంచి ధర లభిస్తుందన్న ఆశ ఉన్నా తెగుళ్ళతో నిరాశ నిస్పృహలు చోటు చేసుకుంది.

జగన్ పాలన కోసం వేచిస్తున్న ప్రజానీకం

– చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి

చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రజలందరు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన కోసం మరోసారి వేచి చూస్తున్నారని చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి పేర్కొన్నారు. మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినంను పురస్కరించుకుని చిత్తూరు నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చిత్తూరు పాత మున్సిపల్ బస్టాండ్, గిరింపేట సర్కిల్, గాంధీరోడ్డు జంక్షన్, కట్టమంచి, ఎంఎస్ఆర్ సర్కిల్, మురకంబట్టు, సంతపేట సర్కిల్, చిత్తూరు రూరల్ మండలంలో కేక్ కట్ చేసి నాయకులు, తినిపించి నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదినం

గుడిపాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రం గుడిపాలలో శనివారం వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. వైకాపా సీనియర్ నాయకులు రజనీకాంత్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రకాష్, రజనీకాంత్, రెడ్డప్ప, మొగిలిరెడ్డి, కృష్ణమూర్తి, మునీంద్రయాదవ్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరిధిలో మంచినీటి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు నగర పరిధిలో 1.44 కోట్ల రూపాయల ఖర్చుతో డ్రిల్ చేసిన బోర్లు, మోటర్లను శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ప్రారంభించారు. గత ప్రభుత్వంలో నగర పరిధిలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని ప్రస్తుతం అభివృద్ధి కళ్ళకు కనబడుతుందన్నారు. గాండ్లవీధి, మంగసముద్రం, షోకారుకాలనీ, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే డ్రిల్ చేసిన బోర్లు, మోటర్లను ప్రారంభించారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సమస్య పరిష్కారం కావడంతో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్, వైద్యులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెలుగుదేశం డివిజన్ల ఇన్‌ఛార్జీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువు చెప్పే పరిస్థితి కల్పించాలి

చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు విద్యార్థులకు చదువు చెప్పే పరిస్థితి కల్పించాలని ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకోకుంటే ఉపాధ్యాయులు పరీక్షలను సైతం బహిష్కరించడానికి సిద్ధంగా వున్నామని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు సిద్ధయ్యశెట్టి మృతిని నిరసిస్తూ శనివారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ఉపాధ్యాయులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ నాయకులు మణిగండన్, సుధాకర్‌రెడ్డి, రెడ్డప్పనాయుడు, రెహెనాబేగం, పి.భాష, కె.సరిత, పి.సురేష్, కె.గణేష్‌కుమార్, సాధనకుమార్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుపై రాజీలేని పోరాటం

బంగారుపాళ్యం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో అధికారం చేపట్టడానికి ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంపై కూటమి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం సాగిస్తామని మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలిత కుమారిలు అన్నారు. శనివారం బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 52వ జన్మదినంను వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ ఆలయంలో వైఎస్ జగన్ పేరుమీద అర్చన, పూజా కార్యక్రమాలు చేపట్టి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, మండల వైకాపా కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, వైకాపా నాయకులు సర్దార్, కృష్ణమూర్తి, థామస్, శరత్‌చంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గజేంద్ర, సాకీర్, కిషోర్‌కుమార్‌రెడ్డి, మహేంద్ర, జగదీష్, సుబ్రమణ్యం, కామరాజు, మొగిలీశ్వర్, ఎల్లప్ప, అమరనాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాలకు నాక్ అక్రిడేషన్

పుంగనూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీకళాశాలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ శుభవార్త పంపింది. కేంద్రం దేశంలోని ఉన్నత విద్యనందిస్తున్న కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు బాసటగా ఉండేందుకు నాక్ కమిటీ సారధ్యంలో సహకరిస్తుంది. ఆయా విద్యాసంస్థలను పరిశీలించి అక్కడ అమలవుతున్న విధివిధానాల ఆధారంగా గ్రేడింగ్ ఇస్తుంది. ఈక్రమంలో ఈనెల 9న కేంద్రం నుంచి ముగ్గురితో కూడిన కమిటీ సభ్యులు కళాశాలకు వచ్చి సదుపాయాలు, విద్యా ప్రమాణాలు, అమలవుతున్న విధివిధానాలు పరిశీలించారు. కళాశాలకు బిప్లస్ కేటగిరి కేటయించడంతో పాటూ 2.69 సిజిపిఎ ప్రకారం రావడంతో కళాశాల పూర్వవిద్యార్థులు శనివారం ఉదయం కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక సిబ్బందిని శాలువలతో సత్కరించారు.

రైతులను మోసం చేసిన దళారులు అరెస్టు

కార్వేటినగరం, డిసెంబరు 21 ప్రభాతవార్త: రైతులను మోసం చేసిన దళారులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 20లక్షల విలువ గల 4ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ.హనుమంతప్ప, ఎస్ఐ రాజ్‌కుమార్‌లు తెలిపారు. కార్వేటినగరం మండలంలోని గుండ్రాజుఇండ్లు గ్రామానికి చెందిన మురళి అనే వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ రైతులకు మాయమాటలు చెప్పి బాడుగ డబ్బులు, ట్రాక్టర్ల ఇయంఐ డబ్బులను కడతామని రైతుల యొక్క వ్యవసాయ ట్రాక్టర్లును తీసుకొని ఏకాంబరం అలియాస్ చిన్నా, శంకర్ అను వారికి ఇప్పించగా వారురైతులను మోసం చేసి ట్రాక్టర్లకు ఇయంఐ డబ్బులు కట్టకుండా, వారికి ట్రాక్టర్లను ఇవ్వకుండా మోసం చేశారని రైతుల నుండి అందిన ఫిర్యాదు మేరకు కార్వేటినగరం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేయడమైనదన్నారు. శనివారం ముద్దాయిలైన మురళి, ఏకాంబరం, శంకర్‌లను అరెస్టు చేసి వారి వద్ద నున్న సుమారు 20లక్షల విలువ గల 4ట్రాక్టర్లను రికవరీ చేసి యజమానులకు అప్పగించడం జరిగిందన్నారు. మండల పరిధిలో ఇలాంటి మోసాలకు మోసపోవద్దని పోలీసువారు తెలిపారు. ఈ కేసును త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేసిన పిసి – 1855 రాజశేఖర్ , హెచ్‌జి –144 యువరాజు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

రేపటినుంచి దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు శిబిరాలు

– కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు చొరవతో కుప్పం నియోజకవర్గంలో అర్హత, అవసరత కలిగిన దివ్యాంగులకు వివిధ రకాల పరికరాలు అందించేందుకు గాను ప్రత్యేక గుర్తింపు శిబిరాలను ఈనెల 23న కుప్పం, 24న రామకుప్పం జడ్పీ హైస్కూళ్లలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. కృత్రిమ అవయవాల తయారీ సంస్థ (అలిమ్కో) వారు ఈ శిబిరంకు హాజరవుతున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో గుర్తించిన వారికి చేతికర్రలు, వాకర్లు, మూడు, నాలుగుకాళ్ల చేతికర్రలు, వీల్ చైర్లు, బ్యాటరీ ట్రైసైకిల్, కుష్టు వ్యాధి గ్రస్తులకు లెప్రసీ కిట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు విశాఖపట్నంకు చెందిన వెంకటరమణి అనే భక్తురాలు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు రూ1,00,016లను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరిండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నల్లారిని కలిసిన ఎస్వేఆర్

చౌడేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని సనాతనధర్మ పరిరక్షణ అవార్డు గ్రహీత, బోయకొండ ఆలయ మాజీ ఛైర్మన్ ఎస్.కె. వెంకటరమణారెడ్డి కలిశారు. శనివారం నల్లారి నివాసంలో ఎస్వేఆర్ మర్యాద పూర్వకంగా కలిశారు. సనాతన ధర్మ పరిరక్షకుడిగా పుంగనూరు, తదితర ప్రాంతాల్లో తాను చేసిన సేవలు, పురాతన దేవాలయాలు, నూతన ఆలయాల జీర్ణోద్ధరణను గురించి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డికి వివరించారు. అనంతరం ఆయన్ను పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

వన్నియకుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్‌గా వేణుగోపాల్

కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర వన్నియ కులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్‌గా కుప్పంకు చెందిన మాజీ ఎంపీటీసి, కుప్పం మండల డీలర్ల సంఘ అధ్యక్షుడు కెంచె వేణుగోపాల్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో డైరెక్టర్ పదవి అప్పగించిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఇతర నేతలకు ఆయన కృతజ్ఞతలుతెలిపారు. వన్నియకులక్షత్రియులఅభివృద్ధి, సంక్షేమానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

నారా భువనేశ్వరి చేతుల మీదుగా సభ్యత్వం పొందిన కనకమేడల

కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

బెంగళూరు టిడిపి ఫోరం వ్యవస్థాపకుడు కనకమేడల వీరాంజనేయులు శనివారం సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేతుల మీదుగా టిడిపి శాశ్వత సభ్యత్వం పొందారు. లక్ష రూపాయల రుసుము ఆయన శాశ్వత సభ్యత్వానికి చెల్లించారు. శాశ్వత సభ్యత్వం పొందిన కనకమేడలను నారా భువనమ్మ అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పాల్గొన్నారు.

- ఘనంగా వైఎస్ జగన్ జన్మదినం

పాలసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఎన్నికల్లో స్వప్రయోజనాల కోసం అమలు కాని హామీలు



ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత పనితీరుపై ఆరు నెలల్లోనే ప్రజలు విసుగు చెందారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ జగన్‌ను గెలిపించడానికి ప్రజలందరు ఎదురు చూస్తున్నారని జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ కృపాలక్ష్మీ పేర్కొన్నారు. పాలసముద్రం గుండుబావి ఆవరణలో శనివారం వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శేఖర్‌మండడి, జడ్పీటీసీ అన్బుగలన్, ఎంపిటీసీ గోవిందరాజులు, నాయకులు పోలయ్య, సుందర్‌రాజన్, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదినం

పెనుమూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శనివారం పెనుమూరులో వైకాపా నాయకులు ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలవకుంట గ్రామంలో నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. జిల్లా వైకాపా కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి, వైకాపా నాయకులు మహాసముద్రం సురేష్‌రెడ్డి, జడ్పీటిసీ దొరస్వామి యాదవ్, ఎంపిటీసీ సుభాషిణి, స్థానిక నాయకులు గోవిందరెడ్డి, దూదిమోహన్, చక్రవర్తినాయుడు, మధుసూధన్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, గోపినాధ్, ఈశ్వర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రాజారెడ్డి, పయణి, తేనెపల్లి మురళీ లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చౌడేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండులోని వైస్సార్ విగ్రహం ముందు కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, వైకాపా మండలాధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, హెచ్‌డిఎస్ మాజీ ఛేర్మన్ కళ్యాణ్‌భరత్, ఉపాధ్యక్షులు నరసింహులుయాదవ్, సుధాకర్‌రెడ్డి, బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, సభ్యుడు పవన్‌రాయల్, హరీష్ రాయల్, మాజీ ఎంపిపి రుక్మిణమ్మ, ఠాణాదార్ నాగరాజ, నాగభూషణరెడ్డి, నున్నా భాస్కర, షఫీ, లక్ష్మీనరసయ్య, తొండా శ్రీరాములు మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ధ్యానంతో ప్రశాంత జీవనం

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరురూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త: ధ్యానం చేయడం ద్వారా ప్రశాంత జీవనాన్ని గడపడంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పెంపొందిం చుకోవచ్చునని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంతపేటలోని రామచంద్ర మిషన్ యోగాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో యోగ, ధ్యానం ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశాలనీ, ప్రతిరోజు ధ్యానం చేయడంతో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పొందవచ్చుననీ, ముఖ్యంగా విద్యార్థులు, యువత యోగ, ధ్యానంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన్ ప్రతినిధులు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్త బద్రీనారాయణ జన్మదిన వేడుకలు

చిత్తూరురూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త: ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాజకీయ నాయకులు, ఆర్‌కెవి ద్యాలయ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలల కరస్పాండెంట్ డికె బద్రీ నారాయణ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. బివి రెడ్డి కాలనీలోని ఆయన స్వగృహంలో బలిజసంఘ నాయకులు, తెలుగుదేశం, జనసేన నాయకులతో పాటు ఆర్‌కె కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ

చిత్తూరురూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణం, నాయుడు బిల్డింగ్‌లోని విజయం విద్యా సంస్థల ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీని డిఎస్పీసాయినాథ్, ట్రాఫిక్ సిఐ నిత్య బాబులు ప్రారంభించారు. విద్యాసంస్థల అధినేత డా.ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల ద్వారా నిరంతరం జరుగుతున్న విపత్తులను ప్రాణ నష్టాన్ని తమ విద్యాసంస్థలో అన్ని విభాగాల్లోని సిబ్బంది, విద్యార్థులకు తెలియజేస్తూ హెల్మెట్ తప్పకుండా ప్రతి ఒక్కరు వాడాలని సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే సుమారు 100మందికి పైగా పాల్గొన్న ఈ ర్యాలీ కళాశాల నుంచి ప్రారంభమై గాంధీ కూడలి, దర్గా కూడలి, పాత బస్టాండ్ మీదుగా జిల్లా కోర్టు భవనం వరకు సాగింది.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి : తహశీల్దార్

వెదురుకుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వం రెవెన్యూ సమస్యలు పరిష్కారం కొరకు ప్రతిష్టత్మకంగా తీసుకుని రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందిని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్ధార్ రమేష్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీకృష్ణ ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయం భారతం మిట్ట వద్ద శనివారం సదస్సు నిర్వహించారు. రెవెన్యూపరిధిలోని 46 మంది రైతులు వివిధ సమస్యలతో కూడిన వినతులు అందజేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ కోమల, మండల తెలుగు దేశం పార్టీ క్లష్టర్ ఇన్‌చార్జీ మోహన్ మురళి, వీఆర్వోలు శాంబశివ రెడ్డి, హరికృష్ణ, హేమాద్రి రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్ షిప్ మరియు జాబ్‌మేళాపై అవగాహన

వెదురుకుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు జాబ్‌మేళా, ఇంటర్న్‌షిఫ్ పై శ్రీసిటీ వివిధ కంపెనీలు, డిఆర్‌డిఎ స్కిల్‌డెవలప్‌మెంట్ ఉమ్మడి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనపట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. మనకు దగ్గరలో తిరుపతి జిల్లాలోని శ్రీసిటిలో పలు కంపెనీలు విద్యార్థులకు అవసరమైన ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లత, శ్రీసిటీ హెచ్‌ఆర్ శంకర్, డిఆర్‌డిఏ ఉపాధి కల్పన వాలంటీర్ క్రిష్ణయ్య ఏక్యూఎసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్, జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ నాగేశ్వరరావు, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ భరణినాధ్ రెడ్డి, వై.శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

గంగాధర నెల్లూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త: మండలంలోని 32 పంచాయతీలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గంగాధర నెల్లూరులో వైయస్సార్ పార్టీ నియోజక వర్గ ఇచార్జ్ కృపాలక్ష్మి హాజరై కేక్‌ను కట్ చేసి నాయకులు కార్యకర్తలతో పంచుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాజీ సిడిసి ఎంస్ చైర్మెన్ వేల్కూరు బాబు రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపిపి అనిత లోకేష్ కామసాని చిన్నమ్మ రెడ్డి మునిరాజా రెడ్డి రామచంద్రా రెడ్డి హేమచంద్రా రెడ్డి సుబ్రమణ్యం యాదవ్ గోవింద రెడ్డి గోవిందయ్యకేశవుల రెడ్డి వరదరాజు రెడ్డి లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తవణంపల్లెలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



తవణంపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను మండలంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన తవణంపల్లె వైకాపా పార్టీ కార్యాలయంలో మండల వైకాపా కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి, ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు గాంధీబాబు, సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, పరమేశ్వరెడ్డి, అరగొండ కిషోర్ కుమార్‌రెడ్డి, రవిరెడ్డి, వైవి.రమణారెడ్డి, పట్నంబాబురెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, దూర్వాసులురెడ్డి, దాములతో పాటు జగన్ యూత్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐరాలలో... ఐరాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రం ఐరాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, ఎంపీపీ చింతం మోహన్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఐరాల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లును పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సురేష్‌రెడ్డి, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మోహన్‌రెడ్డిలతో పాటుల పలువురు నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ఒత్తిడి విముక్తి కోసం ధ్యానం .ప్రిన్సిపాల్

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి నేతృత్వంలో విద్యార్థినిలందరిచేత ధ్యానం చేయించడమైనది ముందుగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ధ్యానం అనేది మనసును శాంత పరిచి మనోబలాన్ని దాగివున్న అనంత శక్తి మూలాన్ని గుర్తించడంలో సహాయపడే చక్కటి నైపుణ్యమని, సమయ నిర్వహణ శక్తిని పెంచడంలోనూ, అలసిపోయినప్పుడు కొన్ని నిమిషాల పాటు అయినా ధ్యానం చేస్తే తక్షణ శక్తి సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సులోచన దేవి, ఎస్ సంధ్యారాణి, పి హరిబాబు, ఎన్ నయన కుమార్, జి దీనపల్లి కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు 15 నిమిషాలపాటు ధ్యానం చేశారు.

ఎస్వీయూలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్(ఐఐపీఎ), ఎస్వీయూ డైరెక్టరేట్ ఆఫ్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీనివాస ఆడిటోరియంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన సైబర్ సెక్యూరిటీ నిపుణులు ఎల్ నరసింహారావు ప్రధాన వక్తగా విచ్చేసి స్మార్ట్ ఫోన్ల భద్రత, వాట్సప్ వినియోగం, ఈమెయిల్స్, ఇతర యాప్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న ఆధునిక సమాజంలో సైబర్ భద్రత ప్రధాన సమస్యగా మారిందన్నారు. అనంతరం అతిథులను దుశ్శాలువతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బీవీ మురళీధర్, ఐఐపీఏ ఛైర్మన్ ప్రొఫెసర్ బి లక్ష్మమ్మ, కార్యదర్శి ప్రొఫెసర్ డి కృష్ణమూర్తి, డాక్టర్‌కల్యాణ్, ప్రొఫెసర్‌వరప్రసాద్ రాఘవన్, డాక్టర్ డి వివేక్, సుమారు 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 21 ప్రభాతవార్త: పేదల పెన్నిధి జననేత జగన్ జన్మదిన వేడుకలను వైసీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, సోషల్ మీడియా జేసీఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం వైసీపీ నాయకులు మాజీమార్కెటింగ్ కమిటీచైర్మన్‌తుపాకులగురునాథం, ఎస్సీ సెల్ నాయకులు జి.గురవయ్య, ప్రసాద్‌పాల్, మనీనాయుడు, ప్రసాద్, జయచంద్ర బాబునాయుడు, కొండ గిరి పాల్గొన్నారు.

స్టార్టప్‌లు ఫాస్ట్‌ట్రాక్ అడ్వాన్స్‌లో కోటక్

తిరుపతి, డిసెంబర్ 21ప్రభాతవార్త: కోటక్ మహీంద్రబ్యాంకు లిమిటెడ్ సిఎస్ఆర్ ప్రయత్నాల క్రింద కోటక్ బిట్‌ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ప్రారంభించింది. స్టార్టప్‌లు వృద్ధిసవాళ్లను అధిగమించడానికి ,వాటి వ్యాపారాలను సమర్థవంతంగా పెంచుకోవడంలో సహాయపడానికి ఈ ప్రోగ్రామ్స్ రూపొందించబడింది. ఐఐఎంఎ వెంచర్స్, ఎన్ఎస్ఆర్ ఇసిఎల్, టి.హబ్ టాప్ ఇంక్యుబేటర్‌ల సహకారంతో తగిన యాక్సలరేషన్ కార్యక్రమాలను కోటక్ అందిస్తోంది. భారతీయ స్టార్టప్ పర్యావరణ సంస్థ శక్తివంతమైనదని, మార్కెట్ విస్తరణ, కస్టమర్ సముపార్థన, కార్యాచరణను ఉన్నతస్థాయికి తీసుకెళ్ళడం వ్యూహాత్మక భాగస్వామ్యాలు వంటి ముఖ్యసవాళ్ళను ఎదుర్కొంటోందన్నారు. కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హిమాన్షునివ్‌సర్కర్ ప్రారంభ దశ స్టార్టప్‌నుండి అభివృద్ధి చెందుతుందన్నారు.

రైతులకు యూరియా కొరత తీర్చండి

.తొట్టంబేడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త రైతులకు యూరియా కొరతను తీర్చాలని మండల తెలుగదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు ఆగడంతో ఒక్కసారిగా రైతులు పంటల ఎరువులు వేయడంతో సన్న యూరియా లేకపోవడం వల్ల ఇందులో యూరియా కలుపు మండుదలు, గుళికలు, పాస్ఫేట్, సల్ఫేట్, పొటాష్, మరియు క్రిమిసంహారక ముందు కలపడం వీలవుతుందని కానీ పెద్ద సైజు యూరియా రావడంతో రైతులు దానిలో చెప్పిన మందులను కలపడానికి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులకు వెంటనే ఎక్కువ మోతాదులో సన్న యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై స్థానిక శాసనసభ్యుడు బొజ్జలవెంకటసుధీర్ విరూపాక్షపురం గ్రామ రెవెన్యూ సదస్సులో రైతుల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారని గుర్తుచేశారు.

జగన్ జన్మదిన వేడుకల్లో పేదలకు దుస్తులు పంపిణీ

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 21 ప్రభాతవార్త:



వైసీపీ అధినేత, రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినవేడుకల్లో భాగంగా వైసీపీ పార్టీ మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జగన్ జన్మదిన సందర్భంగా చిత్రపటాన్ని ఉంచి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సుమారు 200 మంది పేదలకు చీరలు, లుంగీలు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నల గోపాల్‌రెడ్డి, వైస్ఎంపీపీ మునికృష్ణారెడ్డి, కాటూరి ఎంపీటీసీ నెలటూరు రవి, బుచ్చినాయుడు కండ్రిగ సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కె.ఎం.రాజా, భాస్కర్‌రెడ్డి, బాల శేఖర్, తులసి, నాగూర్ నాయుడు, పెంచలయ్య, యాకోబుతో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో సూళూరుపేట ఎంఎల్ఏ పూజలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్తుల రద్దీకనబడింది. ఈ నేపథ్యంలో సూళూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ వారి కుటుంబసభ్యులతో జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద పిఆర్ఓ రవి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఆమెతో పాటు తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రమణ్యం ఉన్నారు.

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజం

తొట్టంబేడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక ధర్మరాజులగుడి సమీపంలో ఉన్న శ్రీచైతన్య-3వ బ్రాంచిలో గణిత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజం 138వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళలు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. చిన్నారులు గణిత ప్రాజెక్టులు, గణిత క్విజ్, గణిత పజిల్స్ వంటి పోటీలు పెట్టి ఇందులో గెలిచిన వారికి మెడల్స్, సర్టిఫికెట్‌లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ప్రిన్సిపసల్ నిరోష, డీన్ సురేంద్ర, ఇన్‌ఛార్జి సోనియా, పిఈటి శంకర్, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచెర్ల ఉర్దూ, బాలుర ఉన్నత పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

రొంపిచెర్ల, డిసెంబర్ 21, ప్రభాతవార్త: మండలంలోని రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత, బాలుర ఉన్నత పాఠశాలలను ఉర్దూ జిల్లా పర్యవేక్షణాధికారి ఎల్. అప్సర్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయుల రికార్డులను, విద్యార్థుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజనంను రుచి చూశారు. అనంతరం ఆయనకు పాఠశాలల్లో ఉండే సమస్యల గురించి పాఠశాల కమిటీ ఛైర్మన్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ఖాదర్ బాషా, టీడీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అంజాద్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు వి. ప్రకాష్, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, నసీమా, ఫయాజ్ అహ్మద్, గంగాధర్, శైలజ, ఆసీఫా, రహనుమా, శ్రీనివాసులు, రసూల్ ఖాన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు సైతం ప్రభుత్వ పథకాలు

చంద్రగిరి, డిశంబర్ 21 ప్రభాతవార్త: చంద్రగిరి మండల మారుమూల గ్రామాలకు సైతం ప్రభుత్వ పథకాలను అందించడానికి కెనరా బ్యాంక్ కృషి చేస్తుందని చంద్రగిరి బ్రాంచ్ మేనేజర్ జక్కా పాపయ్య అన్నారు. మండల పరిధిలోని కొటాల గ్రామంలో శనివారం కెనరా బ్యాంక్ సేవలను వివరిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళ నుండి 70 ఏళ్ళ వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రదాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రదాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కెనరా బ్యాంక్ సేవలను మారుమూల గ్రామాలలో ప్రజలకు అందించడానికి బ్యాంక్ సిద్దంగా వున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ మేనేజర్ లోహిత్ రెడ్డి, ధనలక్ష్మి, నందకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, నాగార్జున, వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సదస్సులు

చంద్రగిరి, డిశంబర్ 21 ప్రభాతవార్త: రెవెన్యూ పరంగా భూ సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా మీభూమి మీహక్కు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శివసుబ్బ రామయ్య తెలిపారు. మండల పరిధిలోని శానంబట్లలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో తగిన ఆధారాలను జతచేసి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, టిడిపి నాయకుడు ధర్మగారి దేవేంద్ర రెడ్డి, మండల సర్వేయర్ సురేష్‌బాబు, హౌసింగ్ ఏఈ రాము, విలేజ్ సర్వేయర్ నాగార్జున, విఆర్ఓ శివకుమార్, సెక్రటరీ హారతి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఆధ్యుడు జగన్

రామచంద్రపురం, డిశంబర్ 21 ప్రభాతవార్త: సంక్షేమ పథకాల ఆధ్యుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. శనివారం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి మండల అధ్యక్షుడు ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అదేవిధంగా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, సర్పంచ్‌లు మురగయ్య, గణపతి రెడ్డి, ఇమాల్‌రెడ్డి, నాయకులు సాయిశశికాంత్, బీకిరెడ్డి, గిరి, చిరంజీవులు నాయుడు, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ధనుర్మాస ప్రత్యేక బస్సులు

తిరుపతి(రవాణ), డిసెంబర్ 21ప్రభాతవార్త:

పవిత్రమైన ధనుర్మాసంలో స్థానిక ఆలయాలు సందర్శనకు భక్తులకు ఆర్టీసి ధనుర్మాస ప్రత్యేక బస్సులు నడుపుదుతున్నారు. డిసెంబర్ 16వతేదీ నుండి జనవరి 15వరకు ప్రతి వైష్ణవాలయాలను దర్శించి పూజలు చేసే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి ముఖ్య ఆలయాలు అత్తిరాల, నందలూరు, ఒంటిమిట్ట, దేవుని కడప, పుష్పగిరి, పెంచలకోన, రంగనాథగుడి, నరసింహకొండ, వేణుగోపాలస్వామి ఆలయం (కార్వేటిన గరం), నారాయణవనం, నాగలాపురం, సురుటుపల్లి, గోల్డెన్‌టెంపుల్; కాంచీపురం, శ్రీనివాసమంగాపురం, వాల్మీకిపురం, కదిరి ప్రాంతాలకు ఇతర ఆలయాలకు బస్సులు ఇవ్వబడుతుందని ఆర్ఎం జగదీశ్‌తెలిపారు. మరిన్ని వివరాలకు తిరుపతి-9959225670, అలిపిరి-9959225671, మంగళం-7893723453, శ్రీకాళహస్తి-9959225 67 3, పుత్తూరు-9959225680, సత్యవేడు-9959225682, గూడూరు-9959225644, సూళ్ళూ రుపేట-9959225646, వేంకటగిరి-9959225647, వాకాడు-9959225644నంబర్లకుసంప్రదించాలి,

భక్తిభావం పెంపొందించిన నగరసంకీర్తన

తిరుపతి(రవాణ), డిసెంబర్ 21ప్రభాతవార్త:

తిరుపతినగరంలో ప్రతి శనివారం ఉదయం చేపట్టే నగరసంకీర్తన భక్తిభావాన్ని పెంపొందిస్తోంది. ప్రతి శనివారం ఉదయం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, భజనమండలి కళాకారులు ఆధ్వర్యంలో ఈ నగరసంకీర్తన చేపడుతున్నారు. భజనమండలి కళాకారులు మరింత భక్తితో భజనలు చేసుకుంటూ గోవింద నామస్మరణలు, రామనామస్మరణలు చేస్తూ నగరంలోని పలు వీధుల్లో నామసంకీర్తనతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేస్తున్నారు. ధనుర్మాసంలో నగరసంకీర్తనతో కోటిజన్మల పుణ్యఫలాన్ని ఇస్తుందన్నారు. ఈ భజనల్లో గుండాల గోపీనాథరెడ్డి, వాసుదేవరెడ్డి ,పద్మ, రామచంద్ర, ఉషారాణి, మహాలక్ష్మి, జయమ్మ, కల్పన, మోహన్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, సురేంద్రరాజు, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

తిరుచ్చి వాహనంపై “శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు”

చంద్రగిరి, డిశంబర్ 21 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. పోటెత్తిన భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరుచ్చి వాహన సేవ కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది సుబ్రమణ్యం, గోపాల్ భట్టాచార్య సంతానకృష్ణన్, డాక్టర్ లక్ష్మిరాజేష్, నాళ్ళూరి విష్ణుమూర్తి, డివిఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త:

స్థానిక వరదరాజు నగర్ శ్రీపురం కాలనీలో ఉన్న భాష్యం పాఠశాలలో జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రామానుజన్ క్యాలిబర్ పరీక్షను విద్యార్థులచే మ్యాథ్స్ ఎక్స్‌పోను ప్రిన్సిపల్ బాలాజీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ క్లిష్టమైనవి కూడా పరిష్కరించలేని గణిత సమస్యలను తన అపార మేధా సంపత్తు తో చిటికలో పరిష్కరించగలిగిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్. అందుకే ఆయన జన్మదినం మనం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని, విద్యార్థులు అందరూ గణితం అనగానే భయపడకుండా దానిమీద మక్కువ పెంచుకోవడం వలన చాలా సులువుగా నేర్చుకోగలరని, భవిష్యత్తులో అందరూ గొప్ప వ్యక్తులుగా రాణించాలని అన్నారు. రామానుజన్ క్యాలిబర్ పరీక్షలలో, ఎక్స్పోలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దిశా పోలీస్ స్టేషన్ సిఐ మహమ్మద్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ ఇన్చార్జి సుధా కుమారి, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల విద్యార్థులు పాల్గొన్నారు.

కొలకలూరి సాహిత్య పురస్కారాలకు కవితలు ఆహ్వానం

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త: ప్రతిభగల రచయితలను ప్రోత్సహించే గత 17 ఏళ్లుగా నిర్వహిస్తున్న కొలకలూరి సాహిత్యా పురస్కారాల ఎంపిక ప్రక్రియకు కవితా శీర్షికలను ఆహ్వానిస్తున్నట్లు మహిళావర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా మూడు విభాగాలలో పురస్కారాలను అందిస్తున్నామని, కవిత్యంలో ఆసక్తిగల శీర్షికకు కొలకలూరి భాగీరథీ కవిత్వ పురస్కారం, నాటక విభాగంలో కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారం, పరిశోధన విభాగంలో కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం ఉంటుందని తెలియజేశారు. మూడు విభాగాలలో ఉత్తమ గ్రంథాలను ఎంపిక చేసి రూ.15వేల నగదు, జ్ఞాపిక అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు జనవరి 15లోపు తమ శీర్షిక, గ్రంథాలను పంపాల్సి ఉంటుందని తెలిపారు. కవిత్వం, నాటక శీర్షికలు పంపాల్సిన చిరునామా, కొలకలూరి మధుజ్యోతి, ఫోన్ నంబర్ 944192 31 72, తెలుగు విభాగ అధ్యక్షులు, పద్మావతి మహిళా వర్సిటీ, తిరుపతి517502 అడ్రస్ కు పంపాలని,అలాగే పరిశోధనకు సంబంధించిన గ్రంథాలు ప్రొఫెసర్ కొలకలూరి సుమకిరణ్, ఫోన్ నంబర్ 9963564664,ఇంగ్లీష్‌విభాగం,ఎస్వీయూనివర్సిటీ,తిరుపతి5171502చిరునామాకుపంపాలని కోరారు

సంస్కృత వర్శిటీలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త:

సంయుక్త రాష్ట్ర సాధారణ అసెంబ్లీ సూచనల ప్రకారం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ యోగ విజ్ఞాన విభాగం 21 డిసెంబర్ 2024 న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించినది. ఈ సందర్భంగా ధ్యానంపై మూడు రోజుల అవగాహన మరియు శిక్షణ శిబిరం నిర్వహించనున్నది. ఈ కార్యక్రమానికి ట్రాన్స్‌సెండెంటల్ ధ్యాన ఉపాధ్యాయుల సహకారం అందించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి,టీం సభ్యులు జనకిరామ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి ధ్యానాన్ని ఆరోగ్యకరమైన,సంతోషకర మైన జీవితం కోసం ఒక మార్గంగా అందరికీ అవగాహన కలిగించాలని, ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ధ్యానంలో ఉన్న ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని వివరించారు.డా. ఆర్. లక్ష్మినారాయణ , యోగ విజ్ఞాన విభాగం హెడ్ మాట్లాడుతూ ప్రతి రోజు ధ్యానం చేసే వారికి ఒత్తిడి నివారణ, శారీరక మరియు మానసిక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.ఈ మెగా ధ్యాన కార్యక్రమంలో శ్రీ జానకిరామ్ మరియు అతని టీమ్, డా. బలిచక్రవర్తి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, రిజర్వేషన్ సెల్ చైర్పర్సన్, డా.జ్ఞానరంజన్ పాండా జగన్నాథ్ స్టడీస్ డైరెక్టర్, డా.వేణు ప్రకాష్ బోర్కర్ మరియు డా. టి.శివకుమార్, శ్రీ.కె.సి.ఎస్. లోకేశ్వర్, శ్రీ.రాహుల్ కుమార్ శర్మ మరియు యోగ విద్యార్థులు, విశ్వవిద్యాలయం అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గణిత దినోత్సవంలో ప్రతిభ చూపిన చిన్నారులు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో చిన్నారులకు గణిత దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించారు. శనివారం పాఠశాల కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదనరెడ్డి సారధ్యంలో సంబరాలను ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి పాఠశాలలో చిన్నారుల ప్రతిభ ప్రస్ఫుటించారు. చిన్నారులు ఏర్పాటు చేసిన ప్రయోగాలు ఎంతో ఆలోచింపజేసాయి. బేబీక్లాస్, 1వ తరగతి విద్యార్థులు తమలోని ప్రతిభతో గణితానికి సంబంధించిన టిఫోర్ నెంబర్ ఆఫ్టర్ నెంబర్ ఆర్డర్ వీలను తయారు చేసిన సారాఫోర్డ్‌దాస్ పలువురిని ఆకట్టుకుంది. అలాగే నెంబర్ ఛార్ట్‌ను కూడా రూపొందించారు. ఈ ప్రదర్శనను గమనించిన ఉపాధ్యాయులు ఆ చిన్నారులలోని ప్రతిభను ప్రశంసించారు. అలాగే ఆ బాలికలోని అబూబకర్ సిద్దిఖ్ కూడా నెంబర్ ఛార్టును రూపొందించారు. ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మధుసూదనరెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లోని ఉత్సాహం చూస్తుంటే భవిష్యత్తులో వారు రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జగనన్న జన్మదిన వేడుకలు: అన్నదానం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని రాజీవ్ సర్కిల్ వద్ద శనివారం మాజీముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా కార్యకర్తలు,ద్వితీయశ్రేణి నాయకులు నిర్వహించారు. మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ఆదేశాలతో వారి సహచరులు కార్యకర్తలను చేపట్టారు. వైయస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అందంగా అలంకరించారు. ఇక్కడ జగనన్న జన్మదిన కేక్‌నుకట్ చేసారు. నిరుపేదలకు స్టీల్ ప్లేట్లను ఉచితంగా అందించారు. అలాగే ఇక్కడ భారీ ఎత్తున అన్నదానం జరిపారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,పాలు,బిస్కెట్లు అందించారు.శ్రీకాళహస్తి,తొట్టంబేడు, ఆర్టన్ నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారానికే...రెవెన్యూ సదస్సులు

తిరుపతిరూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త: భూమికి సంబంధించిన సమస్యలు, వివాదాలు పరిష్కరించుటకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతిరూరల్ తహశీల్దార్ బి.రామాంజులునాయక్ తెలిపారు. శనివారం తిరుపతిరూరల్ మల్లంగుంట గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 14 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఎఫ్‌లైన్, మ్యుటేషన్, ఇతర భూమికి సంబంధించిన సమస్యలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోర్లపల్లి మునిస్వామిరెడ్డి, అవిలాల దిలీప్ యాదవ్, సర్పంచ్ భర్త రామచంద్రయ్య, ఉప సర్పంచ్ జయచంద్రారెడ్డి, ఆరీవ రఘువర్మ, విఆర్వో యోగానంద తదితరులు పాల్గొన్నారు.

సి.గొల్లపల్లిలో జగనన్న జన్మదిన వేడుకలు

తిరుపతిరూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సి.గొల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. తిరుపతిరూరల్ మండల ఉప మండల ధ్యక్షుడు విదుదల మాధవరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అభిమాననేత జన్మదిన వేడుకలకు స్వచ్ఛందంగా తరలివచ్చి, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కొత్త బస్సులు మంజూరు చేయండి:స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు నిధులివ్వండి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శనివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా పరిశీలనలు, తనిఖీలు జరిపారు. అధికారులను ముచ్చెమటలు పట్టించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆర్టిసి బస్టాండ్‌లో పర్యటించారు. ఇక్కడి నుంచే సంబంధిత అధికారులు, నాయకులకు ఫోన్ చేసి నిధులు కోరారు. సాంఘిక సంక్షేమ, ఆర్టిసి శాఖల మంత్రులతో చరవాణి ద్వారా చర్చించారు. శ్రీకాళహస్తిలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ రూపు రేఖలు మార్చటానికి, ఆధునీకరించటానికి ప్రత్యేక నిధులు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఇక పురాతన కాలం నాటి ఆర్టిసి బస్టాండును 1979లో నిర్మించారు. తదుపరి చెప్పుకోదగ్గ అభివృద్ధి లేదు. మరమ్మత్తులకు నిధులతో పాటు పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తి నుంచి దూరప్రాంతాలకు నడపటానికి కొత్త బస్సులను మంజూరు చేయాలని సంబంధిత చైర్మెన్, మంత్రిని కోరారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్వాన్నం: శ్రీకాళహస్తి డిగ్రీకళాశాల మైదానంలో తన తండ్రి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మించారని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి అన్నారు. ఐదేళ్ల పాటు పరిపాలించిన వైకాపా ప్రతినిధి ప్రకటనలే తప్ప గ్రౌండ్‌నుకూడా ఆక్రమించుకోవటానికి ప్రయత్నించారన్నారు. ఇక స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆటలాయలకు అడ్డాగామార్చారన్నారు. తన అనుయాయులకు సొంత ఆస్తిలా ధారాదత్తం చేసి వ్యవస్థను అస్తవ్యస్తం చేసారన్నారు. కోట్లు వెచ్చించిన కాంప్లెక్స్ బీటలు వసలకు నిలయంగా మార్చారన్నారు. ఇక్కడ నుంచి శాప్ చైర్మెన్ రవినాయుడుతోమాట్లాడుతూస్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆధునీకరించి యువతన ప్రతినిత్యం వ్యాయామాలు, క్రీడలు ఆడుకునే విధంగా తీర్చి దిద్దాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ మహిళా హాస్టల్‌ను తనిఖీ చేసారు. ఇక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో చర్చిస్తూ కనీసం సదుపాయాలు మరమ్మత్తులకు మొదటి దశగా కనీసం రూ. 25లక్షలు మంజూరు చేయాలని కోరారు.ఆయనతో పాటు పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు,కంఠా రమేష్, మాజీ కౌన్సిలర్ జబీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయు కేంద్రీయ గ్రంథాలయంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త: శ్రీ వెంకటేశ్వర వర్సిటీ లో కేంద్రీయ గ్రంథాలయంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ప్రధాన అధికారి ఆచార్య కొంగర సురేంద్ర బాబు మాట్లాడుతూ ధ్యానం వలన మానసిక ప్రశాంతత చేకూరి ఏకాగ్రత పెరిగి పోటీలలో విజయావకాశాలు సాధ్యపడుతుందని,కనుక విద్యార్థులు కొంత సమయాన్ని ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

జయరామయ్య ఆధ్వర్యంలో 300 మందికి వస్త్రదానం

తిరుపతి విద్య డిసెంబర్ 21 ప్రభాత వార్త:

ఏపీ దళిత కాపు టీబీ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ అయినటువంటి డాక్టర్ జయ రామయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగ్రామం అయినటువంటి వెదురుకుప్పం మండలం మొరవ గ్రామంలో ఏపీ దళిత కాపు టీబీ అసోసియేషన్ వారు సుమారు 300 మంది పేద ప్రజలకు ఆర్థిక సహాయం మరియు అన్నదానం వస్త్ర దానం చేయడం జరిగింది. ఆదేవిధంగా ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏపీ దళిత కాపు టీబీ అసోసియేషన్ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ శివ,కాపు రమేష్ రాయల్..

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విజయపురం, డిసెంబరు 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం మండలంలోని పన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్ నాలుగు రోడ్ల కూడలిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జగన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గోవిందర్, వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, మాజీ ఆర్టీసీ చైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోవర్ధన్‌నాయుడు, సర్పంచ్‌లు శ్రీరాములురెడ్డి, మనోహర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రెడ్డి, బాబు, సుధాకర్, మురళీకృష్ణారెడ్డి, కుప్పారెడ్డి, రాజేష్, నాయకులు సతీష్ యాదవ్, చెంచు వరప్రసాద్, జిల్లు దాస్,రమేష్‌రెడ్డి, రవినాయుడు, శివరాజు,అంగముత్తు,సుబ్రహ్మణ్యంమందడి,వెదలాల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నగరి, డిసెంబరు 21 ప్రభాతవార్త: రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. రక్తదానాలకు సిద్ధం చేసిన టీ షర్టులను ఆవిష్కరించారు. 30 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి నగరి లయన్స్‌క్లబ్ వారు టీ షర్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఎన్‌సిసి ఆఫీసర్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గోపి, అధ్యాపకులు అరుణకుమారి, సుబ్రహ్మణ్యం, రామానుజులు, నగరి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాజారాజేశ్వరి, ఉపాధ్యక్షులు మంజుల, డైరెక్టర్లు ప్రభాకరరాజు, రవిబాబు, హరిప్రసాద్‌వర్మ, సభ్యులు మోహన్, మహ్మద్ రఫీ, ప్రభుత్వాస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి టీడీపీ బడా నేత సుమారు వంద మందితో పార్టీలో చేరిక

నగరి, డిసెంబరు 21 ప్రభాతవార్త: నగరి మున్సిపాలిటీ కేవీపీఆర్‌పేటలో టీడీపీకి చెందిన బడా నేత ఈకే అయ్యప్పన్ తన అనుచరులు వంద మందితో వైసీపీ పార్టీలో చేరారు. శనివారం కేవీపీఆర్ పేటలోని తన నివాసం వద్ద పెద్ద ఎత్తున జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించిన టీడీపీ నేత ఈకే అయ్యప్పన్ మాజీ మంత్రి రోజాను రప్పించి ఆమె సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. ఇకపై రోజమ్మ నాయకత్వాన్ని బలపరుస్తూ వైసీపీ పార్టీలో కొనసాగుతానన్నారు.

తిరుపతి డివిజన్

అక్షయ క్షేత్రంలో జగనన్న జన్మదిన వేడుకలు

తిరుపతిరూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త: వైయస్.జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల పాలిట విద్యా పెన్నిధి అని తుడ మాజీ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. వైయస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం తిరుపతిరూరల్ అక్షయక్షేత్రంలో వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మిఠాయిలు, బ్రేడ్స్, పండ్లును పంచిపెట్టారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఎన్నో పథకాలను గత ఐదు సంవత్సరకాలంలో ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థి సంఘ నాయకులు మోహన్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, ఓంప్రకాష్‌రెడ్డి, అయ్యప్ప, వెంకటేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కసవరాజుగుంట కట్టపై రోడ్డు ఏర్పాటు చేయండి

కార్వేటినగరం,డిసెంబరు 21 ప్రభాతవార్త: కార్వేటినగరం పంచాయితి పరిధిలోని కసవరాజుగుంట కట్టపై రోడ్డు ఏర్పాటు చేయాలని రైతులు కార్వేటినగరం రెవిన్యూసదస్సులో సమస్యను లేవనెత్తారు.ఎన్నో తరాలుగా కసవరాజుగుంట సమీపంలోని రైతులకు దారి సౌకర్యం లేదని,చినుకు పడితే పొలాలకు వెళ్ళలేక పోతున్నామని తాహశీల్దార్ కె.నాగరాజు దృష్టికి తీసుకెళ్ళారు. 50కుటుంబాల రైతులలో ఎవరైనా హరి అయితే నీటిలోనే శవాన్ని తీసుకెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పొలాల్లో పండించింది ఇంటికి తీసుకు రావాలన్నా,పొలాలకు ఎరువులు,ముడిసరుకులు తీసుకెళ్ళాలన్నా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కసవరాజగుంట కట్టను సర్వే చేయించి ,జెసిబి సాయంతో చదును చేసి ట్రాక్టరు నడిపే విధంగా శాశ్వత రోడ్డును ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. రెవిన్యూ సదస్సులో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ,బి.సి.సంఘ నాయకుడు రవియాదవ్,ఇన్‌చార్జి ఇఓపిఆర్‌డి నాగరత్నమ్మ,సబ్-రిజిస్ట్రర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్,విఆర్ఓ బాలుసింగ్,సర్వేయర్ సుదర్శన్,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

నారాయణవనం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి 52వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నారాయణవనం బైపాస్ జంక్షన్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలను సత్యవేడు నియోజకవర్గ పరిశీలికులు నూకతోటి రాజేష్, ఎంపిపి పి దివాకర్‌రెడ్డిలు వేశారు. అలాగే కేక్ కట్ చేశారు. సాయంత్రం తుంబూరులో జరిగిన జగన్ జన్మదిన వేడుకల్లోను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, నాయకులు ఎ అన్నాదొరై, రాకేష్ కిరణ్, ఆర్‌డి గురుస్వామి, సాయిరవి, హేమచంద్రారెడ్డి, సుబ్రమణ్యారెడ్డి, ధర్మలింగం, గుణశేఖర్, శరవణ, దొరైరాజ్, కుప్పుస్వామిరెడ్డి, పళనిరెడ్డి, అశోక్, తిరువేంగడం, వైకాపాకార్యకర్తలుపాల్గొన్నారు

మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో అవసరం : ఛైర్మన్ డాక్టర్ అశోకరాజు

నారాయణవనం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

మండల పరిధిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ కె అశోకరాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు గంట పాటు యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. మానసిక ప్రశాంతతకు యోగ చేయడం చాలా అవసరమన్నారు. విద్యార్థి దశ నుంచే యోగను అలవాటు చేసుకోవడం చాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రాజు, హెచ్‌ఓడిలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రమేష్, సురేష్, ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీబీ పురంలో జగన్ జన్మదిన వేడుకలు

కేవీబీ పురం, డిసెంబరు 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగన్ జన్మదిన కేక్ కట్ చేసి అందరికి అందజేశారు. లాల్‌బాబుయాదవ్, వైస్ ఎంపీపీ సరస్వతి రమేష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రామ్మో హన్‌వర్మ, దశరథరామిరెడ్డి, పాతపాళెం సర్పంచ్ ప్రవీణ్, దిగువ పుత్తూరు సర్పంచ్ బాలాజీ, బాలసుబ్రహ్మణ్యం, మండలకో-ఆప్షన్‌మెంబరుజాకిర్‌హుస్సేన్, మండల యువత అధ్యక్షుడు జగదీష్‌కుమార్, శాస్త్రిరాజు, వెంకటయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

సత్యవేడు, డిసెంబరు 21 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల అధ్యక్షుడు సుశీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కలసి జగన్ జన్మదిన కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బీరేంద్రవర్మ, నిరంజన్‌రెడ్డి, బెల్ట్ రమేష్, రవిరెడ్డి, ఎంపీ రవి, శ్రీధర్, టెంకాయల కిష్టయ్య, మస్తానమ్మ, శేఖర్, మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిప్పర్లపై సత్యవేడు సీఐ కొరడా

సత్యవేడు, డిసెంబరు 21 ప్రభాతవార్త:

సత్యవేడులో ఓవర్ లోడింగ్ టిప్పర్లపై స్థానిక సీఐ మురళీనాయుడు అధికారులు కొరడ ఝుళిపిస్తున్నారు. శనివారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి పట్టణ పరిధిలోనిపలు ప్రాంతాల్లో వాహనాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో కంకర, డస్ట్, క్వారీల నుంచి బాడీ లెవెల్ కంటే మితిమీరి వేసుకొస్తున్న టిప్పర్లను గుర్తించి వాటికి జరిమానాలు విధించడం జరిగింది. అధిక టన్నేజీతో కంకర, డస్ట్ వంటివి తరలింపుకు పూనుకుంటే చట్టపర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

పాకాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త పాకాల మండలంలో శనివారం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైయస్ఆర్ సీపీ మండల నాయకుల సమక్షంలో స్థానిక పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజల మధ్య ఘనంగా జరుపుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రీఎంబర్స్‌మెంట్,విద్యాదీవెన నిధులు విడుదల చేయాలి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్‌మెంట్,వసతి దీవెన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని శనివారం శ్రీకాళహస్తిలోని ఆర్‌టిసి బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారతవిద్యార్థి సమైక్య, ఏఐఎస్ఎఫ్ సారథ్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏరియా అధ్యక్షులు శివ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ముఖేష్,చైతు, సల్మాన్, అంకయ్య తదితరుల సారథ్యంలో ధర్నా జరిపారు.

ఘనంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

నింద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త: మండల కేంద్రం నింద్ర,కచ్చరవేడు గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగింది. ంండల యంపిపి దీపాజలంధర్‌రాజు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు,అభివృద్ధి చేసి పేద ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. 300 మందికి అన్నధానం నిర్వహించినారు.ఈకార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,కో ఆప్షన్ మెంబరు అనిల్,యంపిటిసి విజేష్,సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, నాయకులు మునిక్రిష్ణారెడ్డి,మహేష్,రామచంద్రయ్య,సత్యరాజ్,సుధాకర్,సెల్వం, పండు,దినకర్, దామోధరం, గుణ,మల్లిఖార్జున్‌నాయుడు, వెంకటేశులు,అబ్రహాం, బసవయ్య, నామదేవరెడ్డి, మోహన్, ధర్మారెడ్డి,గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఓంశక్తి ఆలయానికి సేవ చేసే భాగ్యం అదృష్టం

-కాంగ్రెస్ ఇన్‌చార్జి లోకేశ్‌రెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 21ప్రభాతవార్త: అమ్మవారి భక్తుడుగా, భక్తివిశ్వాసాలు కలిగిన తాను, నాగాలమ్మ ఓంశక్తి అమ్మ కొలువైన ఆలయానికి తనవంతుగా వితరణ చేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఐరాల లోకేశ్‌రెడ్డి తెలిపారు. ఇది నా జన్మకు కలిగిన భాగ్యంగా తెలిపారు. ఇందిరమ్మకాలనీలో నిర్మిస్తున్న నాగాలమ్మ ఓంశక్తి అమ్మ ఆలయానిర్మాణానికి అవసరమైన 40వేల రూపాయలు విలువైన సిమెంట్ బస్తాలను ,ఇనుము అందించగల శక్తిని దేవతలు ప్రసాదించారన్నారు. ఆలయ నిర్మాణంలో తన భాగస్వామ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిందర్, హేమంత్‌రెడ్డి, అక్బర్, శివ,బాలాజీ, మనోజ్. శేఖర్, పార్వతి, ఆలయ కమిటీ సభ్యులు సుబ్రమణ్యం, వెంకటేశ్ పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గూడూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : పట్టణంలో జరిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. పట్టణంలోని శాంతినగర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేరీగా మురళి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ అందించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయ కుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సంపత్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సునీల్, రాధారెడ్డి, సుభాన్ లు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోండి

వెంకటగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ఏపి ఆర్టీసి నిర్వహిస్తున్న కార్గో పార్సిల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. కార్గో మరియు పార్సిళ్ళ రవాణాలో భాగముగా డోర్ డెలివరీ మాసోత్సవములు జరుగుతున్నట్లు తెలిపారు. డిపోలో ఉద్యోగులకు కరపత్రములు పంచి ఉద్యోగులందరూ వారి వారి బంధు మిత్రుల ద్వారా ఈ డోరు డెలివరీలు విరివిగా బుక్ చేయించాలని, ఉద్యోగులు కూడా దీనిలో భాగ స్వామ్యం కావాలని డి యం అన్నారు. బుక్ చేసినవి 24 గంటల్లో వారి యొక్క ఇంటివద్దకే వెళ్లి ఈ డోరు డెలివరీ సదుపాయము ద్వారా అందించబడుతాయి.

ఎన్‌బికెఆర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 1995-99 విద్యా సంవత్సరంలో చదివిన ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. ముందుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలలో చదువు ముగించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యార్థుల సమ్మేళనం ప్రతి సంవత్సరం కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆనవాయితీగా జరుగుతున్నాయని, అందుకు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసులు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ విక్రమ్‌కుమార్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

23న గూడూరులో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : గూడూరులోని సిఆర్‌రెడ్డి కల్యాణ మండపంలో ఈ నెల 23న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావిజ్ఞప్తుల స్వీకరణ (సిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు కోట మండల తహశీల్దార్ కె.జయజయరావు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కోట మండలంలోని ప్రజలు తమ సమస్యలపై ఈ నెల 23న జరిగే ఈ కార్యక్రమానికి తరలివచ్చి తెలియజేయాలని కోరారు.

తడలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

తడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం తడలో ఆ పార్టీ నాయకులు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు, తడ సర్పంచ్ కె.ఆర్ముగం ఆధ్వర్యంలో పేదలకు అన్నదానంతో పాటు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నిధులివ్వండి

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలోని జూనియర్ కాలేజి మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతృత్వంలో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు కేటాయించే నిధుల్లో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ నాయకులు వరప్రసాద్, నాగరాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట, షార్ వారి ఆధ్వర్యంలో శనివారం బస్టాండు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు రామిశెట్టి అంకిల్‌రావు పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ ఆదిశేషారెడ్డి, అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణారావు, ట్రెజరర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా రెవెన్యూ సదస్సులు

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : గత 15 రోజులుగా జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో ఒక్క సమస్యనైనా పరిష్కరించిన దాఖలాలు లేవు. దీనికి నిదర్శనంగా గురు, శుక్రవారాల్లో మేనకూరు, ఓజిలి మండలం అత్తివరం గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు స్వీకరించడం, సమస్యలు వినడానికి పరిమితమైంది. శనివారం నాయుడుపేట మండలం కోనేటిరాజుపాలెంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తాహశీల్దార్ మాగ్నర రాజేంద్ర, ఆర్‌ఐ సాయి తదితరులు పాల్గొని అర్జీలు తీసుకున్నారని, పరిష్కారం ఎప్పుడో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రభస

-టెండర్ల పిలుపుకు ఆమోదం అవసరం లేదా -మున్సిపల్ కమీషనర్‌పై కౌన్సిలర్ల అసంతృప్తి

పలమనేరు,డిసెంబర్ 21 ప్రభాతవార్త: పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ రభసగా కొనసాగింది.మున్సిపల్ కమీషనర్ తీరుపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. గత 3 నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించలేదని పలు అభివృద్ధి పనులు తిరస్కరణ, ఆమోదంపై కౌన్సిలర్ల సమాచారం ఇవ్వకనే ఎలా చేపట్టారని కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్‌ను ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాల్సి ఉండగా రూ.60లక్షల ఎంపి నిధులు 2023లో టెండర్లను పిలవడం జరిగింది. టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఆ పనులను చేపట్టక పోవడంతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన టెండర్‌ను రద్దు చేయడానికి ఆమోదం కోరారు.అయితే కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ టెండర్ల రద్దుకు కౌన్సిల్ ఆమోదం కోరడం సరే కౌన్సిల్ ఆమోదం లేకనే ఆ టెండర్లను ఏ వ్యక్తికి ఎలా కేటాయించారని మున్సిపల్ కమీషనర్‌ను ప్రశ్నించారు. కౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్ మాట్లాడుతూ పలమనేరులోని రాఘావులబ్బ వద్ద నీటి సుధీకరణ ప్లాంటు ఏర్పాటుకు భూ సేకరణ చేపడుతున్నారని, అయితే ఆ భూమికి వెళ్ళటానికి రోడ్డు సౌకర్యం లేదని అలాంటి ప్రాంతంలో కొంత మంది వ్యక్తుల భూమిలు యజమానులతో ఒప్పంద చేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మున్సిపల్ వైస్‌ఛైర్మన్,కౌన్సిలర్లు ప్రమేయం లేకుండానే భూ సేకరణకు చర్యలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. దీనిని సుధీకరణ ప్లాంటు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతానికి భారీ యంత్రాలను తరలించడం సాధ్యంకాదని ఈ విషయాన్ని పలమనేరు ఎమ్మెల్యే, అధికారులు పరిశీలించాలని కోరారు. కౌన్సిలర్ హైదర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ధారణల ప్రకారం గతంలో కేటాయించిన దుకాణాలను కౌన్సిల్ గతంలో ఆమోదించారని ప్రస్తుతం మున్సిపల్ అధికారులు ఆ దుకాణాలను అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రస్తు తం పలు ప్రాంతాలలో ఆక్రమణలను మరవి కొందరికి అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. గతంలో 11మంది పారిశుద్య కార్మికులకు నియామకాన్ని కౌన్సిల్ ఆమోదించింది.2021 నుండి 2023 పనులు చేయించుకుని వేతనాలు ఇవ్వకుండా వారిని పంపివేసి కొత్తగా ఇతరులను తీసుకోవడాని ఏమిటని ప్రశ్నించారు.

ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో ద స్కూల్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త: ముంబాయి వారిచే నిర్వహించిన జాతీయ స్థాయి ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీకాళహస్తి ద స్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చూపినట్లు శనివారం ద స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్ తెలిపారు. ఈ పోటీల్లో గణితం,విజ్ఞాన శాస్త్ర పాఠ్యాంశాలపై జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలు నిర్వహించారు. మొదటి స్థాయి టాలెంట్ పరీక్షల్లో 4 నుంచి 9వ తరగతి విద్యార్థులు 34మంది ప్రథమ,ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించారని వివరించారు. 208మంది విద్యార్థుల్లో, 153 మంది రెండవ స్థాయి పరీక్షలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్ వివరించారు.గణితం,విజ్ఞాన శాస్త్రంలో పట్టు సాధించుటకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విజేతలైన విద్యార్థుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రూ.200 కోట్ల పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబరు 21 ప్రభాతవార్త : పల్లె పండుగలో భాగంగా జిల్లా అభివృద్ధికి కేటాయించిన రూ. 200 కోట్ల పనులను జనవరి చివరినాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి పంచాయితీ రాజ్, డ్వామా అధికారులతో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రజా జీవన ప్రమాణాలను మెరుగు పరచడం లక్ష్యంగా ప్రభుత్వం ఆమోదం పొందిన జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామాల్లో వంద కోట్ల రూపాయలకు సంబంధించిన పంచాయితీ రాజ్ పనులను, 70శాతం సంక్రాంతి పండగ నాటికి పూర్తి చేయాలని మిగిలిన 30శాతం పనులను జనవరి చివర నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్, ఎంపీడీవోలు, సహాయ ప్రాజెక్టు అధికారులు, డ్వామా తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన వాకాడులో వైఎస్ ఆర్‌సిపి సీనియర్ నేత కొడవలూరు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అశోక్ స్తంభం కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నేతలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, నెల్లూరు పెంచలరెడ్డి, దొరువుకట్ట రమణారెడ్డి, షేక్ రిమాజ్, వాకాటి రవి, సురేంద్ర రెడ్డి, పి. బాలకృష్ణ, బందిలి వెంకటయ్య, అల్లంక్రాంతి, రాయిపు రవీంద్ర, షేక్ షబీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను తిరుపతి జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 52కేజీల కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందిల ప్రసన్న, గాలి శ్రీనివాసులురెడ్డి, హర్షవర్ధన రెడ్డి, గూడలి ఉపసర్పంచ్ విజయసారథిరెడ్డి, ఏడుకొండలు పాల్గొన్నారు.

సిద్ధవరంలో రెవెన్యూ సదస్సు

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కోటమండలం సిద్ధవరం గ్రామంలో శనివారం తహశీల్దార్ కె.జయజయరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలపై ప్రజలు అర్జీలు అందజేస్తే విచారణ జరిపి 45 రోజుల్లోగా ఆ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అజ్మతుల్లా ఖాన్, మండల సర్వేయర్ గోపిరెడ్డి, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పోటాపోటీగా శనివారం నిర్వహించారు. ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే వినాయకగుడి సెంటర్ వద్ద మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకులుకట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మన్నారు పోలూరులో జగన్ జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నేతలు చిన్ని సత్యనారాయణ, మీజూరు రామకృష్ణారెడ్డి, బందిలి మహేష్, పేర్నాటి లక్ష్మి, కె.లక్ష్మమ్మ, బాబురావు, నాగేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, తుపాకుల ప్రసాద్, కృపాకర్‌రెడ్డి, అలవల సురేష్, కర్లపూడి సురేష్, బద్దెపూడి మోహన్‌రెడ్డి, తడ ఎంపిపి కొళవి రఘు, ముంగర శేషారెడ్డి, శరత్ గౌడ్, గోగుల తిరుపాల్, బండి రాజేష్, మునిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్‌ను తక్షణమే చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జీఓ 77ను రద్దు చేసి యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.ప్రవీణ్, తేరే సూర్య తదితరులు పాల్గొన్నారు.

స్మార్టులాక్ ద్వార చోరీలు నియంత్రించవచ్చు : డిఎస్‌పి

నాయుడుపేట,డిసెంబరు 21 ప్రభాతవార్త:స్మార్టులాక్‌ను దేవాలయాలు, షాపులు, ఇళ్ళకు అమర్చుకోవడం ద్వార చోరీలు జరగకుండ నియంత్రిచవచ్చునని నాయుడుపేట డిఎస్‌పి చెంచుబాబు తెలిపారు.ఆయన ఆధ్వర్యంలో నాయుడుపేట సబ్‌డివిజన్ కార్యాలయంలో వివిధ షాపుల యాజమానులు, మతపెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.డిఎస్‌పి చెంచుబాబు మాట్లడుతూ నాయుడుపేట పట్టణంలో కొన్ని ప్రదేశాల్లో సిసికెమేరాలు లేకపోవడంతో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కొత్తగా వచ్చిన సైరన్ తాళంను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం ఆయన షాపు యాజమానులకు స్మార్టులాక్‌పై పలుసూచనలు,సలహాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిఐ భాబి,పోలీసు సిబ్బంది, మతపెద్దలు,షాపుల యాజమా నులు తదితరులు ఉన్నారు.

శ్రీనివాస రామానుజన్ సేవలు ఎనలేనివి

గూడూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : స్థానిక ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్గీయ శ్రీనివాస రామానుజన్ 137వ జన్మదినం సందర్భంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శివప్రసాద్ రామానుజన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలు అమూల్యమైనవని విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నారాయణ రాజు, శ్రీధర్ శర్మ, డాక్టర్ పీర కుమార్, డాక్టర్ విజయ మహేష్, రవిరాజు, లక్ష్మి, మైమూన్, శైలజ, హిమబిందు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన డీఎస్పీ

గూడూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : గూడూరు రెండో పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను శనివారం గూడూరు డిఎస్పి వివి రమణ కుమార్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా గూడూరు సబ్ డివిజన్ పరిధిలోని రెండో పట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగిందని స్టేషన్లో రికార్డులు పరిశీలించారు. నమోదైన కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ పరిధిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని రోడ్డుపైన ఆటోలు, స్కూటర్లు రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ కంట్రోల్ చేయాలని అన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

గూడూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో జరుగుతున్న ముందస్తు క్రిస్మస్ వేడుకలలోఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సతీమణి సంధ్యారాణి ముఖ్య అతిధిగా విచ్చేసారు. పాస్టర్లకు నూతన బట్టలు అందించి, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుతున్నామన్నారు. అనంతరం సీనియర్ పాస్టర్లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. చిన్నారులు వివిధ రకాల వేషధారణలో వివిధ రకాల కార్యక్రమాలను చేయడంతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెలబల్లి భాస్కర్‌రెడ్డి, గణపతి కిషోర్ నాయుడు, అరికట్ల మస్తాన్ నాయుడు, కొండూరు వెంకటేశ్వరరాజు, పచ్చ వెంకటేశ్వర్లు నాయుడు, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, గుండాల శ్రీదేవి, గుండాల భారతి, ఇజ్రాయిల్, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాడవాడల వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

నాయుడుపేట, డిసంబరు 21 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయుడుపేట-పెళ్ళకూరు మండలాల్లో ఆపార్టీ నాయకులు,కార్యకర్తలు శనివారం వాడవాడల ఘనంగా నిర్వహించారు. అదే విధంగా నాయుడుపేట పట్టణంలోని పాతబస్టాండు వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో వైయస్ఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్టీ చేర్మేన్ కటకం దీపిక, మాజీ సహకార బ్యాంక్ చేర్మేన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,మాజీ మార్కెటింగ్ చేర్మేన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి,ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి,రత్నశ్రీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

23న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

వెంకటగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ఈనెల 23వ తేదీ గూడూరు సి.ఆర్.రెడ్డి కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రాంబాబు తెలిపారు. వెంకటగిరి మండలంలోని సమస్యలు ఉన్నవారు గూడూరులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాలు అందించాలని కోరారు. సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు..

వాకాడులో రెవెన్యూ సదస్సు

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు మీద రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రామయ్య అన్నారు. శనివారం వాకాడు ఒకటో సచివాలయం లోని సర్పంచ్ బండి వెంకట రత్నమ్మ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు నందగోపాల్‌రెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్‌రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రమీల పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, మండల సర్వేయర్ శకుంతల, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, ఈవో పిఆర్‌డి ఉమామహేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, నాయకులు అన్నమేటి చంద్రయ్య, ఎంపీటీసీ కరుణాకర్, గిరి, విఆర్‌ఓలు నెల్సన్, కాటమ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

చెరువు నీటిని తగ్గిస్తే నాట్లు వేసుకుంటాం

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : దాదాపు 350 ఎకరాల్లో నాట్లు వేసుకోవడానికి అదును తప్పుతుందని, ఇకనైనా కల్లూరు చెరువు నీటిని తగ్గిస్తే నాట్లు వేసుకునే వెసులుబాటు కల్గుతుందని చెరువు ఎగువ భాగంలో ఉన్న వాకాడు, జంజాలపాడు రైతులు కోరారు. శనివారం ఎగువ ప్రాంత రైతులు చెరువు వద్ద ఆందోళన చేశారు. రైతు గురవయ్య మాట్లాడుతూ చెరువు ఎగువ భాగంలో అందురు ఎకరా లోపల ఉన్న సన్నా, చిన్న కారు రైతులు ఉన్నారన్నారు. చివరకు ఇరువైపుల రైతులను అధికారులు మాటల మాయతో సర్ది చెప్పి పంపారు.

క్రమశిక్షణే ఎన్‌సీసీలో కీలకం

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో శనివారం 10 ఆంధ్రా నావెల్ యూనిట్ ఎన్‌సిసి వారి ఆధ్వర్యంలో కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభమైంది. ఈశిక్షణ క్యాంప్‌ను కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనడానికి వివిధ విద్యాసంస్థల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ క్యాంప్‌కు అనుమ తించిన కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌లెఫ్టినెంట్ మల్లికార్జునరెడ్డి. ట్రైనింగ్ ఆఫీసర్.డాక్టర్, జి.మాదవయ్యలు పాల్గొన్నారు.

ఓజిలిలో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఓజిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఓజిలిలో మండల కన్వీనర్ పాదర్తి హరినాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్, కొండూరు దామోదర్ రాజు, వెంకటసుబ్బరాజు, ఎంపీటీసీ రఘు రామ రాజు, జే.సి.ఎస్ కన్వీనర్ షేక్‌ఖాదర్ భాషా,మండల మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ నాయకులు, గెడి శ్రీధర్‌రెడ్డి, ఎద్దు, పెంచలయ్య, మురేగేశ్, శ్రీహరి, జడ్డచంద్ర, కాకాని రవి, సర్పంచులు గోపాలయ్య, ప్రభాకర్ రాజు, సాయిరాం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడు మాజీ సీఎం

వెంకటగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి తగ్గ తనయుడిగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి తండ్రికి తగ తనయుడిగా ఎదిగారని వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ తెలిపారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి నివాస గృహంలో వైసీపీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఇప్పటికే విరక్తి చెందుతున్నట్లు తెలిపారు. 2029లో జరగబోవు ఎన్నికల్లో వైసిపి ఘనవిజయం సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుబ్బారావు, కళ్యాణి, వహీదా, నారాయణ శ్రీనివాసులు, నాయకులు ప్రసాద్ రెడ్డి, రాజారెడ్డి, దశరథ రామ్‌రెడ్డి, సిపిఎల్ నరసింహారావు, వెంకటేశ్వర్లు, బండి రమేష్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెడితే సహించేది లేదు : నేదురుమల్లి



వెంకటగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని నియోజకవర్గ ఆ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా కార్యకర్త అయిన పేచి రాజపై అక్రమ కేసు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు ఆయన ఇంట్లో ఉంటే తెల్లవారుజామున వచ్చే పోలీసులు తీసుకెళ్లి తప్పుడు కేసులు పెట్టారని విమర్శించారు. పేచిరాజును పోలీసులు అక్రమంగా నిర్బంధించారని మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు ఇష్టారాజ్యం వ్యవహరిస్తే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు కళ్యాణి, వహీదా, నాయకులు శ్రీనివాసులు రెడ్డి,రాజారెడ్డి, బండి రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ,రాజారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.